## ఓ సుకుమారి...
# టీజర్ విడుదల

తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..! సుకుమారి'. భరత్‌దర్శన్ దర్శకుడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రమిది. మహేశ్వరరెడ్డి మూలి నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం టీజర్ విడుదలైంది. ఒక్క నిజం దాచి పెట్టి కథానాయకుడిగా పెళ్లి చేస్తే ఏం జరిగిందన్న ఆసక్తికర అంశానికి వినోదాన్ని జోడించి ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఝాన్సీ, మురళీధర్‌గౌడ్, ఆనంద్, అంజిమామ, శివానంద్, కోట జయరామ్ తదితరులు నటిస్తున్నారు.

# హిట్ అండ్ రన్ ..
# క్రైమ్ థ్రిల్లర్



సంజయ్ రావ్, నటాషా సింగ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'హిట్ అండ్ రన్'. క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో రాబోతున్న ఈ సినిమాను సతీష్ రెడ్డి అల్లం, కె. శేఖర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి సాయి కృష్ణ సాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన సంజయ్ రావ్ పాత్ర, ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్నాయి. 'హిట్ అండ్ రన్' కాన్సెప్ట్ తెలిసేలా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ 'హిట్ అండ్ రన్' సినిమాలోని హీరోయిన్ పాత్రకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. నటాషా సింగ్ ఈ సినిమాలో రిపోర్టర్ సాక్షి అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకి ప్రిన్స్ హెన్రీ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇదిలా ఉంటే... ఇప్పటికే మోడల్‌గా రాణిస్తూ, పలు కమర్షియల్ యాడ్స్ లో నటిస్తున్న నటాషా సింగ్ తెలుగులో 'హైలెస్సో' మూవీలోనూ యాక్ట్ చేస్తోంది. సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో నటాషాతో పాటు నక్ష శరణ్ హీరోయిన్ నటిస్తోంది. అలానే అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తోంది. 'హైలెస్సో' మూవీ తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల కానుంది. 'హిట్ అండ్ రన్, హైలెస్సో' చిత్రాలతో నటాషా ఎలాంటి గుర్తింపు తెచ్చుకుంటుందో చూడాలి.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published fromPLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737